క్లుప్తంగా

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట: మూసాపేటలోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో 10వ తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులను శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు. తక్కువ ఫీజుతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, పాఠశాల కరస్పాండెంట్ గార్లపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను శనివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్వరలో సీసీ రోడ్డు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, వాసుదేవరావు, ఆదర్శ్ పాల్గొన్నారు.

శ్రీహరిహర క్షేత్రంలో శ్రీవారి కల్యాణం



మూసాపేట: భరత్‌నగర్ కాలనీలోని శ్రీ హరి హర క్షేత్రంలో శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. అర్చకులు బలరామ కృష్ణులు సమక్షంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.

పవర్‌లిఫ్టింగ్ చాంపియన్ రవిసింగ్‌కు అభినందనలు



రవిసింగ్‌ను అభినందిస్తున్న కార్పొరేటర్

బాలానగర్: నిరంతర సాధనతోనే ఏదైనా సాధించవచ్చని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. శనివారం ఫతేనగర్ డివిజన్‌కు చెందిన రవిసింగ్‌ను కార్పొరేటర్ తన కార్యాలయంలో అభినందించారు. కేరళలో నిర్వహించిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో రవిసింగ్ పాల్గొని మూడు బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ సాధించిన పతకాలు క్రీడాకారులకు గుర్తింపును ఇవ్వటమే కాకుండా, ఎందరో క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. శివశంకర్‌గౌడ్, రమేష్, కుమార్‌గౌడ్, కెఎస్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

రమాబాయి అంబేడ్కర్ వర్ధంతి



రమాబాయి అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మూసాపేట: ఆల్‌ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మాత రమాబాయ్ అంబేడ్కర్ 88వ వర్ధంతిని శనివారం మూసాపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ దళిత నాయకులు మల్లు రమేష్, ట్రస్ట్ చైర్మన్ మల్లు ప్రతిభ రమేష్‌లు రమాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య, శ్రామిక మహిళా విభాగం అధక్షులు శారదా రెడ్డి పాల్గొన్నారు.

మురుగు పరుగు ఆగదా..!

దుర్గంధం, దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు





ఆల్విన్‌కాలనీ జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్ల సముదాయాల ముందు..

ఆల్విన్‌కాలనీ: అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థతో స్థానిక ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. కొన్ని నెలలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగునీరు ఇళ్లముందు ఏరులై పారుతున్నా పట్టించుకున్నా నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. డ్రైనేజీ మురుగునీరు పైపులైన్ సామర్థ్యానికి మించి ప్రవహించటంతో పైపులైన్లు సరిపోక రహదారులపైనే ప్రవహించాల్సి వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ శ్రీ తులసినగర్, భూదేవి హిల్స్, షిరిడి హిల్స్, జేఎన్ఎన్‌యూఆర్ఎం ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతూ స్థానిక ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తోంది. స్థానికంగా దేవాలయం, పాఠశాల, ప్లే స్కూల్స్, బ్రాహ్మణ సత్రం వంటివి ఉండటంతో ఆయా ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లి ఉండలేని పరిస్థితి నెలకొంది. దుర్గంధం, దుర్వాసన వెదజల్లటమే కాకుండా ఈగలు, దోమలు వృద్ధి చెందికంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ కారణంగా వాంతులు,దగ్గు, దమ్ము, జ్వరాలు వ్యాపిస్తున్నాయని పలువురు తెలుపుతున్నారు. ప్రతిపక్ష నాయకులు సైతం ఈ ప్రాంతాల్లో పాదయాత్రలు చేపట్టి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావటం లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా కొన్ని నెలలుగా తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని మండిపడుతున్నారు. కనీసం మారుమూల గ్రామలలోనైనా ఇటువంటి పరిస్థితి ఉండదని, హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతాల్లో సమస్య జటిలంగా మారుతోందని అంటున్నారు. అభివృద్ధి జరిగిందని, ఎటువంటి సమస్యలు లేవని చెబుతున్న ప్రజా ప్రతినిధులకు ఈ సమస్యలు కనిపించటం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వారు చేస్తున్న అభివృద్ధికి ఇదే నిదర్శనమంటున్నారు. కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని చెబుతున్న నాయకులకు మా ప్రాంతంలోని సమస్యలు పట్టవా అని ప్రశిస్తున్నారు. రానున్న వర్షాకాలంలో తమ సమస్య ఇలాగే కొనసాగితే ముంపునకు గురయ్యే సమస్య ఏర్పడుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు మా ప్రాంతాల్లో పర్యటించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.







సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ కార్పొరేటర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పారిశుధ్య వ్యవస్థపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లను శుభ్రపర్చాలన్నారు. ఏదైనా వాహనాలు ఇబ్బంది ఉంటే వెంటనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యుత్ పోల్స్ సంబంధించి ప్రధానంగా ఉన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలని, ఇక ముందు ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లు త్వరగా పూర్తి చేసి, డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి హాస్టల్స్, హోటల్స్‌లోని వ్యర్థాలను నేరుగా డ్రైనేజీలోకి వదలకుండా తెలియజేయాలని వినకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సమస్యల పరిష్కారానికి కృషి

మోతీనగర్: మూసాపేట డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు శనివారం మాజీ కార్పొరేటర్ తూమ శ్రావణ్‌కుమార్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట డివిజన్‌లో పర్యటిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

బస్తీ దవాఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే

నిజాంపేట్: పేదలకు మరింత చేరువలో వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను మేయర్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, డీఎంహెచ్ఓ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 24 బస్తీ దావాఖానాల ఏర్పాటుతో మేడ్చల్ జిల్లాలోనే వంద శాతం దవాఖానాలు అందుబాటులోని వచ్చాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాజుల సుజాత, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.



బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

68 నగరాలలో ఎఫ్ఎస్‌టీపీల ఏర్పాటు

ఎంఏయూడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్

గచ్చిబౌలి: తెలంగాణలోని 68 నగరాలలో ఎఫ్ఎస్‌టీపీ (ఫేకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లు ఏర్పాటు చేసినట్లు ఎంఏయూడీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అర్వింద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం గచ్చిబౌలిలోని ఈపీటీఆర్ఐలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఘన, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ'పై నిర్వహించిన వర్క్ షాపునకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో తెలంగాణ రాష్ట్రానికి 26 స్వచ్ఛ అవార్డులు వచ్చాయని చెప్పారు. వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో 2016లో కొత్త నిబంధనలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపాలిటీలలో మానవ వ్యర్థాల నిర్వహణపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ ఘన, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో నూతన ఆవిష్కరణలను వినియోగించుకోవాలని సూచించారు. వ్యర్థాల నిర్వాహణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీడీఎంఏ కమిషనర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

మేథస్సు సమాజానికి ఉపయోగపడాలి



ఆచార్య దార్ల వెంకటేశ్వరరావును సత్కరించిన పూర్వ విద్యార్థులు

- ఆచార్య పరిమి రామనరసింహం
- హెచ్‌సీయూలో పూర్వ విద్యార్థుల సమావేశం

రాయదుర్గం: గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని తెలుగువిభాగంలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య పరిమి రామనరసింహం మాట్లాడుతూ విద్యార్థి వ్యక్తిగతంగా సాధించిన తమ ప్రతిభను సమాజానికి అందేలా చూడాలన్నారు. తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఆచార్య దార్లవెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు, తమ విద్యాసంస్థలకు సహాయ సహకారాలను అందించాలని సూచించారు. ఆచార్యులు పిల్లలమర్రి రాములు, డి విజయలక్ష్మి, డాక్టర్ బాణాల భుజంగరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనాలతో విద్యార్థులు, అధ్యాపకులకు మధ్య ఆత్మీయానురాగాలు పెరుగుతాయన్నారు. అనంతరం అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ తన్నీరు కళ్యాణకుమార్, డాక్టర్ కెవిఎన్‌డి వరప్రసాద్, డాక్టర్ ఆశీర్వాదం, ప్రభాకర్, కరుణ, డాక్టర్ కోలాశేఖర్, డాక్టర్ రవికుమార్, నర్సింహులు, డాక్టర్ గంగరాజు, మూర్తి, రెడ్డిపాషా, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఏఆర్ కంపెనీలో అగ్నిప్రమాదం

బాలానగర్: బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్‌లో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. మధ్యాహ్నం ఎంటీఏఆర్ కంపెనీలో జెర్కొనియం మెటల్‌కు నిప్పు అంటుకొని మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన ఉద్యోగులు కంపెనీ నుంచి బయటకు వచ్చేశారు. దీంతో ప్రాణనష్టం జరగలేదు. జీడిమెట్ల ఫైర్ స్టేషన్ నుంచి సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.



ఇంజినీరింగ్ కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించి పెద్ద ఎత్తున పొగరావటంతో చుట్టు పక్కల వారు ఆందోళన చెందారు. ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

భాగ్యనగర్‌కాలనీ: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మొదటి అంతస్తు నుంచి పడి తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ చంద్రకాంత్ తెలిపిన మేరకు.. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం నిరదిగుట్టకు చెందిన నాతెట్ల అంజయ్య (35) ప్రశాంత్ నగర్‌లో నివాసం ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో రోజువారి కూలి పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి మొదటి అంతస్తుకు వెళ్లాడు. టైరెస్ చివరకు వచ్చి కింద ఉన్న వారిని పైకి రావాలని పిలుస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతని సోదరుడు జనార్దన్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం

బీజేపీ నాయకులు రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి: బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితమని బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్‌లోని ఆనంద్‌నగర్, రాఘవేంద్రకాలనీ సీబ్లాక్‌లో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 రోజులుగా జరుగుతున్న పాదయాత్రలో ప్రజలు రేషన్‌కార్డులు, పెన్షన్లు సరిగా రావడం లేదని, డబుల్ ఇళ్ళు నిర్మాణం చేయలేదని ఫిర్యాదులు అందాయన్నారు. 9 ఏళ్ళుగా ప్రభుత్వం శేరిలింగంపల్లికి చేసిందేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని, ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహ్మయాదవ్, కృష్ణముదిరాజ్,ఆంజనేయులు, చంద్రశేఖర్‌యాదవ్, రాధాకృష్ణయాదవ్, ఎల్లేష్, అనిల్ కుమార్ ,కిరణ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్నాతకోత్సవం

నిజాంపేట్: బాచుపల్లిలోని విజ్ఞాన్ జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో శనివారం 28వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. గ్రామిటానిక్స్ సీఈవో రజత్ ఓజా ముఖ్య అతిథిగా హాజరై పోస్ట్ గ్రాడ్యుయేట్లకు సర్టిఫికెట్లు, పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో జమాపజయాలు రెండు కలిసి ఉంటాయని, దానికి తగ్గట్టుగా పరిస్థితులను ఎదుర్కొంనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్ఎస్ దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కోడె దుర్గా ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

ముగిసిన వర్క్‌షాప్

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో పది రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాపులో శిక్షణ పొందిన విద్యార్థులు శనివారం కూచిపూడి నృత్యాలతో అలరించారు. నృతహస్తాలు, స్థానకాలు, అడుగులు, జతులు, పూజ నృత్యం, జతిస్వరం, రామాయణశబ్దం, అన్నమాచార్య కీర్తనలను ప్రదర్శించారు. కళాకారులు లలితామృత, దీపిక, మోహన్‌రెడ్డి, అక్షయ, శాన్వి, మణిమాల, సాత్విక, మధులిక, మిత్రవింద, సుదీప్తి, హారిక పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

మియాపూర్: చందానగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. అభిషేకాలు, ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

భారతీయ భాషల డిక్షనరీలను రూపొందించాలి

రాయదుర్గం: అనువాదాన్ని ప్రోత్సహించేందుకు ప్రాంతీయ భాషల నిఘంటువులను రూపొందించాలని జీఎల్ఏ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పంచానన్ మొహంతి భాషా పండితులకు సూచించారు. గచ్చిబౌలిలోని మనూలో ఇంగ్లిష్ విభాగం ఆధ్వర్యంలో అనువాద సంస్కృతులు–భాష, సాహిత్యం యొక్క విభజనలను అన్వేషించడం అనే అంశంపై నేషనల్ ట్రాన్స్‌లేషన్ మిషన్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ మైసూరు సహకారంతో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం బహుభాషా దేశం అని అన్నారు. ఫ్రాన్స్ ప్రొఫెసర్ అలైన్ డిసోలియర్స్ మాట్లాడారు. ఈ సమావేశంలో డాక్టర్ గోవిందయ్య, సమీనా తబస్సుమ్, రీసెర్చ్ స్కాలర్ టీనా థామస్, సౌదీఅరేబియా, ఉజ్బెకిస్తాన్, నేపాల్, హంగ్‌కాంగ్ విశ్వవిద్యాలయాలకు చెందిన డాక్టర్ సర్వర్ హుస్సేన్, నిలోఫర్ ఖోడ్జావా, భీమ్‌లాల్ గౌతమ్, జాన్ చున్‌యిన్, వక్తలు ఇస్మత్ మెహదీ, హరీష్‌నారంగ్, సురభిభారతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మియాపూర్: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీ, జనప్రియ వెస్ట్ సిటీ, లక్ష్మీ వెంకట్‌నగర్, గ్రీన్ వ్యాలీ, బీకే ఎన్‌క్లేవ్, రెడ్డీస్ ఎన్‌క్లేవ్ కాలనీల్లో రూ.177.25 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యమన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఎఫ్‌సీఐ కాలనీకి చెందిన నితీష్ పుట్ట ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ స్నేహితులతో కలిసి 2022 నుండి రోజువారి గృహ ప్లాస్టిక్ వ్యర్థాలు, వార్త పత్రికలు, ఉపయోగించిన పుస్తకాలను సేకరించి రీ సైక్లింగ్ విక్రేతలు, కొనుగోలుదారులకు విక్రయించి వాటి ద్వారా వచ్చిన 25 వేల రూపాయలతో కాలనీలో ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేశారు .వీరిని ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణ హితం, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.